

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం, 16 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని పుష్పయాగం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట: రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో మంగళ వారం సాయంత్రం పుష్పయాగ మహెూత్సవం అంగరంగ వైభ వంగా జరిగింది. ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామి వారి మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన చేపట్టారు. సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం వైభవంగా

2 లో

2 లో

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: దార్తి ఆబా జన్ జాటియ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పక్కాగా అమలు అవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే దార్తి ఆబా జన్ జాటియ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ హౌసింగ్ పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ విద్యుత్ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నాలుగు మండలాలలోని 17 గ్రామాలు ఈ కార్యక్రమం కింద ఎంపిక కాబడ్డాయని ఈ గ్రామాలలో 50 శాతం పైబడి జనాభా గిరిజనులు ఉన్నట్లుగా జిల్లా సంయుక్త కలెక్టర్ కు వివరించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు 50 శాతం పైగా ఉన్న గ్రామాలపై దృష్టి సారించారని పార్టీ అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ, మండల స్థాయి కమిటీలు ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాలపై సమీక్ష సమావేశాలను నిర్వహించుకొని సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కిసాన్ సమాన్ నిధి పథకానికి సంబంధించిన లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తియ్యటి విషం!

- నిషేదిత కాల్షియం కార్బైడ్‌తో మామిడి పండ్లను మాగ పెడుతున్న వ్యాపారులు
- ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు
- అధికారుల చర్యలు శూన్యం

మార్కెట్లో కనిపిస్తున్న పచ్చని మామిడి పనులను చూస్తూనే నోరూరుతుంది.. ధరను కూడా లెక్కచేయకుండా వెంటనే వాటిని కొన్ని తినాలని పిస్తోందా.. అయితే ఒక్కక్షణం ఆలోచించండి.. మీరు తింటున్నది మామిడి పండ్లు కాదు.. అవి తీయటి విషం అనే విషయాన్ని ఓసారి గుర్తించండి. మీ ప్రాణాలు కాపాడుకోండి. - విశాలాంధ్ర-జమ్మలమడుగు

మామిడికాయల సీజన్ మొదలవగానే మార్కెట్లోకి కుప్పలు తెప్పలుగా మామిడి పండ్లు వచ్చిపడు తున్నాయి. వ్యాపారులు త్వరత్వరగా సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే విధంగా కాల్షియం కార్బైడ్ విషం పెట్టి మామిడి కాయలను మాగబెడుతు న్నారు. ఇలా మాగబెట్టిన పండును తినడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురవుతారని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షణ కొరవడడంతో వ్యాపారులు తమ ఇష్టానుసారం మామిడి పండును కార్బైడ్‌తో మగబెడుతున్నారు. అవసరమైతే తప్ప అధికారులు వ్యాపారుల పై దాడులు నిర్వహిస్తారు. తూతూమం త్రంగా ఈ వ్యవహారం నడుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం పండ్లను మాగ బెట్టేందుకు ఎథిలిన్ గ్యాస్ వినియోగిస్తూ, ఏసీ గదులను ఉపయోగిస్తున్నారు. పచ్చి మామిడి పనులు తన్ను 45000 నుండి 50వేల ధర పలుకుతుండ గా,మాగ బెట్టిన పండ ధర 60 వేలకు పైగా ఉంది రైతులు పచ్చి మామిడికాయలను

2 లో

ఈదురు గాలుల బీభత్సం

- అరటిపంట నేలమట్టం
- రైతుల ఆవేదన

నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

- విశాలాంధ్ర-మైలవరం

విశాలాంధ్ర-లింగాల: మండలంలో సోమవారం వీచిన ఈదురుగాలులు, వడగండ్ల వానలు రైతుల కలలను కాటిలో కలిపాయి. లింగాల ,గునకనపల్లె, పెద్దకుడాల, రామట్లపల్లి, ఇప్పట్ల గ్రామాల్లో అరటిపంటలు రాత్రికి రాత్రే నేలకొరిగాయి. నిన్ననే వ్యాపారులు కొనుగోలుకు వచ్చి, "ఈ రోజు గెలలు కోసుకెళ్తాం" అని హామీ ఇచ్చిన రైతులు, ఈ ప్రకృతి విపత్తుతో ఒక్కసారిగా నిరాశలో మునిగారు. "పంట కళ్లముందే నాశనమైంది, ఇక బతుకెలా?" అంటూ గునకనపల్లె రైతులు కన్నీరుమున్నీరయ్యారు. పెద్దకూడల గ్రామానికి చెందిన రైతు వై మధుసూదన్ రెడ్డి అయిదు ఏకరాల్లోని

2 లో

మత్తు పదార్థాల నివారణకు సమన్వయంతో పని చేయాలి

- అదనపు ఎస్పి వెంకటాద్రి

2 లో

నగర ప్రజలు పన్ను రాయితీని సద్వినియోగం చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలో ఉంటున్న ప్రజలు ఏక మొత్తంగా చెల్లించే ఆస్తి పన్ను వడ్డీపై 50 శాతం రాయితీ ఈ నెలాఖరు వరకు పొడిగింపు ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ మనోజ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు కడప నగరపాలక సంస్థకు ఆస్తి, ఖాళీ స్థల పన్నులు 2024 2025 మార్చి 31 వ తేది వరకు బకాయిలు వున్న బకాయిదారులు ఈ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీలో 50% శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు తేది: 30.04.2025 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం జారీ చేసిందని, తెలిపారు. కడప నగరపాలక సంస్థ నందు గల పన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని. కోరారు. (ఏప్రిల్)లో కూడా నెలాఖరు వరకు ఈ అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసివున్నారని, కావున ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని నగర పరిధిలోని పన్ను బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి ఏక మొత్తంగా చెల్లిస్తే పన్నులో 5% రాయితీ ఆస్తి పన్నుదారులు 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి ఏక మొత్తంగా చెల్లించిన వారికి ఆస్తి పన్నులో 5% రాయితీ లభిస్తుందని నగర కమిషనర్ తెలిపారు. పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యంగా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, సచివాలయం లలో ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగినదని మరియు ఆన్‌లైన్ ద్వారా గాని (లేదా) పురమిత్ర ఆప్ ద్వారా గాని చెల్లించవచ్చునని అలాగే ఈ కౌంటర్లు సెలవు రోజుల్లోనూ ప్రతి రోజు ఉదయం 9 నుండి రాత్రి 8 గంటల వరకు పని చేస్తాయని తెలిపారు.

ఈదురు గాలుల బీభత్సం

మొదటి పేజీ తరువాయి..

మొత్తం పంట నేలకొరిగింది తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఒక్కో రైతుది ఒక్కో వ్యథ..గత నెల 22న కూడా ఇదే తరహా పెనుగాలులు, అకాల వర్షాలతో అరటిపంటలు దెబ్బతిన్న గాయం మానకముందే, మళ్లీ ఈ విపత్తు రైతులను కుంగదీసింది. "ప్రభుత్వం తమను ఆదుకోవాలి" అని రైతులు వేడుకుంటున్నారు. ప్రకృతి కనికరం కోసం ఎదురుచూస్తున్న రైతన్నల గుండెల్లో ఆశలు చిగురించాలంటే, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అంతా కోరుకుంటున్నారు.

అరటి రైతులను ఆదుకుంటాం: టిడిపి

అరటి రైతులను ఆదుకుంటామని తుంగభద్ర హైలెవల్ కెనాల్ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తెలిపారు. ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటితోటలను మంగళవారం ఆయన మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డితో కలిసి సందర్శించి, రైతులకు ధైర్యం చెప్పారు. "ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందని, నష్టపరిహారం కచ్చితంగా అందేలా చేస్తాం" అని హామీ ఇచ్చారు. ప్రాథమిక అంచనా ప్రకారం, మండలంలో 250 హెక్టార్ల పంట నాశనమైందని వెల్లడించారు. ఈ సందర్భంలో టీడీపీ నాయకులు, రైతులు అధికారులు కలిసి నష్టాన్ని అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు అమర్నాథ్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

తీయ్యటి విషం!

మార్కెట్కు తీసుకువస్తారు.వీటిని క్యాల్షియం కార్బైడ్ వాడి త్వరగా పచ్చటి రంగుతో పాటు పండు మాగినట్లు తయారు చేస్తారు.ఈ మామిడిపండ్లు తినడం ద్వారా ప్రజలు అనేక రకాల శ్వాసకోశ వ్యాధులు గురవుతారని సాక్షాత్తు హైకోర్టు చెప్పినప్పటికీ వ్యాపారులు పెడచెవిన పెడుతున్నారు.కాల్షియం కార్బైడ్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని చెప్పినప్పటికీ ఉపయోగం లేకుండా పోతుంది.కొందరు వ్యాపారులు రహస్యంగా వారి గృహల్లో, గోదాముల్లో మామిడిపండ్లను రాసులుగా పోసి కాల్షియం కార్బైడ్ తో మాగబెడుతున్నట్లు సమాచారం తెలుస్తోంది. మామిడి పండ్లే గాక అరటిపండును కూడా ఈ విధానం ద్వారా మగ బెడుతున్నారు.

కాల్షియం కార్బైడ్ నిషేధంపై నిఘా ఏది?

కాల్షియం కార్బైడ్‌పై నిషేధం ఉన్న ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ అధికారులు పూర్తిస్థాయిలో నిఘా పెట్టడం లేదు.కనీసం స్థానిక అధికారులు కూడా ఈ వినియోగం పై దృష్టి సారించడం లేదు. మామిడి పండు, అరటి పండ్లు,సపోటా పండ్లు ను కాల్షియం కార్బైడ్ వినియోగించి తమ గృహాల వద్దే మాగ బెడుతున్నారు. అధికారులు ఇకనైనా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఫుడ్ కంట్రోల్ శాఖలో సిబ్బంది కొరత ఉందని సమాచారం. దీనిని ఆసరాగా తీసుకుని వ్యాపారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అ శాఖలోని ఖాళీలను భర్తీ చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వ్యాపారస్తులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు వేడుకుంటున్నారు.

నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని మైలవరం, తొర్రివేముల, లింగాపురం గ్రామాలలో సోమవారం సాయంకాలం నుండి రాత్రి వరకు అకస్మాత్తుగా గాలి వాన బీభత్సం సృష్టించింది. దీంతో మండలంలోని పలు గ్రామాలలో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ సరఫరా లేకపోవడంతో పలు గ్రామాలలో చిమ్మ చీకట్లు నెలకొన్నాయి. విద్యుత్ సరఫరా విషయమై విశాలాంధ్ర ప్రతినిధి విద్యుత్ శాఖ అధికారిని సుహాసినిని వివరణ కోరగా మండలంలో మైలవరం తొర్రివేముల, లింగాపురం గ్రామాలలో చెట్లు విరిగి పడటంతో విద్యుత్ స్తంభాలు కూడా నేలకొరిగాయని రాత్రి అవడంతో పనులకు ఆటంకంగా ఉందని అన్నారు. మంగళవారం సాయంత్రం అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేశారు. తొర్రివేముల రోడ్డు మీద భారీ వృక్షం నెలకొరగడంతో మైలవరం ఎస్ ఐ తన సిబ్బంది తో భారీ వృక్షం ను జెసిబి తో పక్కకు తొలగించారు. దీంతో రాకపోకలకు అంతరాయము లేకుండా చేశారు. అకస్మాత్తుగా గాలివాన రావడంతో కలములలో ఉన్న మిరప పంట పూర్తిగా తడిచి దెబ్బతిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి దెబ్బతిన్న మిరప పంటలు పరిశీలించి న్యాయం చేయాలని తొలివేముల మాజీ సర్పంచ్ ఎద్దుల రామాంజనేయులు కోరారు.

వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని పుష్పయాగం

ప్రారంభమైంది. తులసీదళాలు, మల్లెలు, రోజా, చామంతి, గన్నేరు, సంపంగి, మొగలి దళం తదితర పుష్పాలు, పత్రాలతో స్వామి, అమ్మవారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి 2.5 టన్నుల పుష్పాలు విరాళంగా అందాయి.ప్రకృతి వైపరీత్యాల నుంచి భక్తులను కాపాడాలని స్వామివారిని ప్రార్థిస్తూ, భూమాతను ప్రసన్నం చేసుకునేందుకు శ్రీవైష్ణవాలయాలలో పుష్పయాగం నిర్వహిస్తారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్‌లో ఇటీవలి ట్రెండ్స్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %ఁ% సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ %ఁ% ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు ఐఈఈఈ ఆర్ ఏ ఎస్ స్టూడెంట్ చాప్టర్‌తో కలిసి "ట్రెండ్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్" పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని డి ఆర్ డి ఓలోగల సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ శాస్త్రవేత్త డి శ్రీనివాసులు రెడ్డి రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రోబోలకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు, వాటి సేవలను ఆర్మీలో వినియోగించుకునేందుకు అవసరమైన సరికొత్త కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు ఎన్నో పరిశోధనలు చేసి అభివృద్ధి చేశారు అని ఆయన అన్నారు. జాతీయ అభివృద్ధి, భద్రత మరియు పారిశ్రామిక ఆటోమేషన్ కోసం రోబోటిక్స్ తో కృత్రిమ మేధస్సును అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను మరియు ఆవిష్కరణ, పరిశోధన మరియు ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ ద్వారా భారతదేశ సాంకేతిక పురోగతికి తోడ్పడాలని విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది అని, కానీ సాంకేతికత అభివృద్ధి చెందుతూ మరియు మెరుగుపడుతున్న కొద్దీ దాని ప్రభావం పెరిగే అవకాశం ఉంది అన్నారు. భారత ప్రభుత్వానికి జి.ఏ.ఐ కి సంబంధించిన సాంకేతికతల ఆవిర్భావం మరియు విద్య, తయారీ, ఆరోగ్య సంరక్షణ, ఆర్థికం మరియు ఇతర రంగాలలో వాటి వేగవంతమైన విస్తరణ గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ వర్క్‌షాప్ లో విద్యార్థులు, అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదం, కో ఆర్డినేటర్ మహమ్మద్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నివారణకు సమన్వయంతో పని చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో మత్తు పదార్థాల నివారణకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి కోరారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడానికి ఏర్పాటు చేసిన "ఎలైట్ "యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ (ఈగల్) అంకితభావంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో మాదక ద్రవ్యాల సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ బృందం చర్యలు తీసుకుంటుంది. మాదకద్రవ్యాల విషయంలో ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డీఈఓ కె.సుబ్రహ్మణ్యం, డియం %ఁ% హెచ్ఓజి ఉషాశ్రీ, రాయచోటి జైల్స్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్కే కృష్ణకిషోర్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఎస్.జయరాముడు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి ఎస్.మస్తాన్ వలీ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ యం.తులసిరామ్, సైబర్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, ఈగల్ సెల్ మెంబర్ ఎస్.ప్రతాప్ పాల్గొన్నారు.

17న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఈనెల 17న గురువారం ఉదయం 9 గంటలకు కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 18సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్ డిసి) వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డి నాగార్జున పాత్రికేయులకు తెలిపారు.పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పిజి, ఐటిఐ, డిప్లొమా పూర్తి చేసిన యువతి యువకులు అర్హులు అన్నారు. అనుభవాన్ని బట్టి మంచి వేతనాలు ఉంటాయన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9550095775 నెంబరు గల మొబైల్ కు ఫోన్ తెలుసుకోవచ్చన్నారు. నియోజకవర్గ ఇంఛార్జి జాబ్ మేళా కో ఆర్డినేటర్ ఎస్ సునీల్ కుమార్ అందుబాటులో ఉంటారన్నారు.

పీఈటీల పదవి విరమణ వయస్సు 62ఏళ్లకు పెంచాలని వినతి

విశాలాంధ్ర-సిద్దవటం: రాష్ట్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో డ్రాయింగ్, క్రాఫ్ట్, పీఈటి, సంగీతం, మరికొన్ని విభాగాలలో పార్ట్ టైం టీచర్లుగా పనిచేస్తున్న వారి పదవి విరమణ వయసు 62ఏళ్లకు పెంచేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డిని పార్ట్ టైం టీచర్ల సంఘం (138/2017) రాష్ట్ర అధ్యక్షుడు హాజీ మలంగ్, కోశాధికారి బద్వేలి చిన్న వెంకటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరదేశి ఓబన్న కోరారు. కడప జిల్లా ఎర్రగుంట్ల లోని ఆయన నివాసంలో సోమవారం పిటిఐల సంఘం నాయకులు ఆయన్ను మర్యాదపూర్వంగా కలిశారు. ఆయనకు సమస్యలను వివరిస్తూ పి. టి. ఐ లను ఒకేషనల్ టీచర్లుగా మార్చి, కనీస వేతనం అమలు చేసేందుకు కృషి చేయాలని ఆయనకు వారు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని త్వరలోనే విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని మల్లు రఘునాథ రెడ్డి హామీ ఇచ్చినట్లు పి టి ఐ నాయకులు తెలిపారు. కడప జిల్లా కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, చిన్నయ్య, వసుధ, పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-రాజంపేట: డివిజన్ పరిధిలోని పెనగలూరు మండల కేంద్రంలోని వెంగమాంబ పురం గ్రామానికి స్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం గ్రామ ప్రజలు తాసిల్దార్ అమరేశ్వరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దల కాలం నుండి ఒకచోట గాజుపూస దహన సంస్కరణలకు స్థలం వాడుకుంటుండగా కొంతమంది ఆక్రమణకు గురవుతోందని తాసిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అధికారుల చర్యలు తీసుకొని వెంటనే సర్వే నిర్వహించి శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యలపై తాసిల్దార్ సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి నారాయణ, మహేష్, నరసింహ, సుబ్బరాయుడు, సుబ్బ నరసయ్య, రామయ్య, హరి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గర్భిణులకు పోషక ఆహారంపై అవగాహన

విశాలాంధ్ర,బ్రహ్మంగారిమఠం: మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు పోషకాహారంపై బాలింతలకు చిన్నారులకు పోషకాహారం పైన అవగాహన సదస్సును అంగన్వాడీ సూపర్వైజరులు శారదా ప్రత్యూష చేపట్టారు ఈ కార్యక్రమంలో మల్లెపల్లె పంచాయతీలోని చెంచయ్య గారి పల్లె గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు చిన్న పిల్లలకు పోషకాహారం పై హాస్పటల్ సిబ్బందితో కలిసి కార్యక్రమం చేపటారు ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజరులు శారద, ప్రత్యూష మాట్లాడుతూ వెయ్యి రోజుల గర్భవతులకు కాలమ్, 270, బాలింత నుండి రెండు సంవత్సరాలు, తీసుకున్న పోషక ఆహారం ఆహార ప్రణాళికలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు పైనరాష్ట్ర ప్రభుత్వం ప్రతి అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు నాణ్యమైన పోషక ఆహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని వాడి కేంద్రంలో గుడ్డు పాలు మంచి పోషకాహారం అందించడం గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు బిడ్డలకు తల్లి పాలు పకహారం ఉంటుందని బిడ్డకు పోత పాలు పోయొద్దని తల్లిపాలే చేస్తామన్నారు చిన్నారుపిల్లలకు అంగన్వాడీలో మంచి పోషక ఆహారంతో పాటు పాలు గుడ్లు ఆకుకూరలు కూరగాయల వంటి పిల్లలు ఎదుగుదల ఆగుతారని ప్రతి వారంలో హాస్పిటల్లో సిబ్బంది ద్వారా వైద్య పరీక్షలు ఉంటాయన్నారు వారు పేర్కొన్నారు గర్భవతులు గర్భం దాల్చిన అంటి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలన్నారు అంగన్వాడి కేంద్రంలో వారి వివరాలను నమోదు చేయడం జరుగుతుందని బాలింతలు చిన్నపిల్లల డేటాను నమోదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు బాలింతలు గర్భవతులు పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడపరాదు

- రూరల్ సిఐ గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని జమ్మలమడుగు రూరల్ సీఐ గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని దొమ్మర నంద్యాలలోని శివారెడ్డి కాలనీలోని వాహనదారులకు, ప్రజలకు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలను పెద్దల సహకారం లేకుండా బావులలో చెరువులలో ఈతకు పంపకూడదని సూచించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండ అందరు పాటించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ స్థాయిలో జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్యామ్ సుందర్ రెడ్డి, లక్ష్మీనా రాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మైదుకూరు రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్టీసి కొత్త బస్టాండ్ ముందు ఉన్న కొనిరెడ్డి రామచంద్రారెడ్డి కాంప్లెక్స్ చెందిన రూములు రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్నాయని, అధికారులు రూములు పడగొట్టడానికి మార్కింగ్ వేశారని కాని సదరు రూములను రోడ్డు విస్తరణ పనులలో భాగంగా అధికారులు డెమోలిష్ చేయకుండా రూముల యజమానితో ఒప్పందం కుదుర్చుకొని రోడ్డుపనులు చేస్తున్నారని ప్రజల నుండి తనకు ఫిర్యాదు అందిందని కావున విచారణ జరపాలని జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ జేష్టాది శారద తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ వ్యవహారంలో భాగంగా మైదుకూరు రోడ్డు విస్తరణలో మార్కింగ్ ఉన్న మిగతా రూముల యజమానుల వద్ద నుండి రోడ్డు విస్తరణలో ఎగ్జిక్యూట్ చేసి అధికారులు ప్రజల నుండి లక్షలాది రూపాయలు డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా సదరు కొనిరెడ్డి రామచంద్రారెడ్డి కాంప్లెక్సును డెమోలిష్ చేయకుండా ఉండటానికి అధికారులు కాంప్లెక్స్ యజమానికి రాజకీయ ఒత్తిళ్లకు గురై లక్షల రూపాయలు తీసుకున్నట్లు తనకు తెలిసిందని అన్నారు. కావున రోడ్డు విస్తరణ పనులు స్వయంగా జరగడానికి సంబంధిత అధికారులను ఆదేశించి తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి, ఎంపీపీ శేఖర్‌యాదవ్, కౌన్సిలర్ కల్లూరు నాగేంద్రా రెడ్డి, గోటూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు కందుల కేంద్రాలను వినియోగించుకోండి

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ వారి అధ్వర్యంలో ఏపి మార్కెఫెడ్ అన్నమయ్య జిల్లాలో కంది పండించిన రైతులు కందుల కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ మార్క్ఫెడ్ అన్నమయ్య జిల్లా మేనేజర్ కోరారు. ఇ క్రాప్ చేయించుకున్న రైతుల నుండి ప్రభుత్వం మద్దతు ధరపై ఒక క్వింటాల్ రూ. 7,550/- కందులు కొనుగోలు చేస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్నమయ్య జిల్లాలో రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, నిమ్మనపల్లె, ములకలచెరువు నాలుగు కందుల కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 144 మంది రైతుల నుంచి 55.90 మెట్రిక్ టన్నుల కందులను ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు 47 మంది రైతులకు 15 లక్షలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగినది. ఇది కాకుండా మరో 73 మంది రైతులకు సంబంధించి 17 లక్షల రూపాయలు కూడా రైతుల ఖాతాలో జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధం చేసినది. కావున రైతు సేవా కేంద్రాల ద్వారా కందుల సొమ్ము వివరాలను అన్నమయ్య జిల్లా మార్క్ ఫెడ్ కార్యాలయం ఎప్పటికప్పుడు తెలియజేస్తామన్నారు.

సత్తా చాటిన సిద్దవటం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులు

విశాలాంధ్ర-సిద్దవటం: సిద్దవటం ఎగువపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు కనివిని ఎరుగని రీతిలో.. కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలకు ధీటుగా విజయకేతనాన్ని ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఎంపీసీ గ్రూపులో ఎస్ జాస్మిన్ 1000 మార్కులకు గాను 814 మార్కులు సాధించి చక్కని ప్రతిభ కనబరిచింది. బైపిసి నందు ఆయేషాఖానం 1000మార్కులకు గాను 752 మార్కులు సాధించి తన సత్తా చాటింది.. ఉత్తమ ఫలితాలను సాధించి అందరూ గర్వపడేలా చేసిన సిద్దవటం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ విద్యార్థినులు వరుసగా బైపిసి విభాగం నందు పి. భావన 708మార్కులు, జస్వంతి 622, పి. శివకుమారి 560, పవిత్ర 538మార్కులు ఎంపీసీ విభాగంలో ఎస్.గంగాదేవి 550మార్కులు, సాధించి విద్యార్థినులు హై స్కూల్ ప్లస్ కాలేజీ పేరు నిలబెట్టారు. ఒత్తిడి లేని విద్యతో అధ్యాపకుల ప్రోత్సాహంతో, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

మహిళా ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-రామసముద్రం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా తెలిపారు మంగళవారం రామసముద్రంలో మహిళా సంఘాలు ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలను తన మానస పుత్రికగా చూస్తున్నారని చెప్పారు నాడు ఆయన దూర దృష్టితో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేశారని కొనియాడారు పూచి కత్తు లేకుండా బ్యాంకులు లక్షల రూపాయలు అతి తక్కువ వడ్డీకే మహిళలకు ఇస్తున్నారని చెప్పారు స్త్రీ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1000కోట్లకు పైగా రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు ఉచితంగా కుట్టు మిషన్లు మహిళలకు శిక్షణ ఇచ్చి అందిస్తున్నట్లు తెలిపారు రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసి డాక్టర్లు సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసి పనిచేయని వారిపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తానని చెప్పారు సాధికార సబ్ కమిటీ సమావేశంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారుకార్యక్రమంలో తహసిల్దార్ నిర్మలాదేవి ఎంపీడీవో భాను ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ కృష్ణంరాజు యాదవ్ తిప్పన్న రాజేష్ రూపేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో ద్విచక్రవాహనం ఢీ

- ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-గాలివీడు: ఆటో ద్విచక్రవాహనం ఢీకొని ఇరువురికి గాయాలైన సంఘటన మంగళవారం మండలకేంద్రంలోని చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు నూలివీడుకు చెందిన యోగాంజులు, పార్వతి ఇరువురు ద్విచక్రవాహనంపై చాకిబండ లోని దేవాలయానికి వెళ్లి వస్తుండగా గాలివీడు- రాయచోటి ప్రధాన రహదారి గేటు పెట్రోల్ బంక్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటో మేకలను తప్పించబోయే క్రమంలో అదుపుతప్పి ద్విచక్రవాహనం-ఆటో పరస్పరం ఢీ కొనడంతో ద్విచక్రవాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలయ్యాయి. ఆటో తలక్రిందులుగా పడి లేవదంతో అందులో ఉన్న ప్రయాణికులు ఇద్దరు చిన్నపిల్లలకు స్వల్పగాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహాయంతో గాయపడిన వారిని స్థానిక ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

సైబర్ నెరగాళ్లతో అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-సుండుపల్లె: ప్రజలు సైబర్ నేరగాలతో అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాల నిర్వహణ, అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండాలని ప్రోగ్రాం నిర్వాహకుడు ముబారక్ పేర్కొన్నారు. ఆర్బీఐ సహకారంతో మంగళవారం సుండుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఖాతాకు నామినీని నమోదు చేయాలని, సైబర్ నేరాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకుల్లో ఖాతాలు కలిగిన ఖాతాదారులకు ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను తెలియపరిచారు. పొదుపు సంఘాల వలన కలిగే లాభాలను వివరించారు. అనంతరం కళాజాత ద్వారా హాజరైన రైతులు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫైరింగ్ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా స్థానిక శివాలయం సర్కిల్లో వాటర్ ఫైరింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ఏడీ ఎఫ్ఓ రఘునాథ్ ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాల నుండి ఏ విధంగా తమను తాము రక్షించుకోవాలని ఏప్రిల్ 14వ తేది నుండి 20వ తేది వరకు అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ శంకర్ రెడ్డి, కె.మల్లికార్జున, ఎస్ ఎల్పి డి.నారాయణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ సహాయకులకు సమీక్ష

- 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ
- బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ

విశాలాంధ్ర-సిద్దవటం: మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులకు సమీక్ష సమావేశము, ఒక రోజు శిక్షణ నిర్వహించినట్లు బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ తెలిపారు. సిద్దవటం మండలం వ్యవసాయ అధికారి కార్యాలయంలో మంగళవారం రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులకు సమీక్ష సమావేశము మరియు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రబీ పంటల స్థితిగతులు, రాబోయే ఖరీఫ్ 2025 ప్రణాళిక, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీకి కార్యాచరణ, భూసార పరీక్ష ప్రణాళిక, ప్రకృతి వ్యవసాయం అమలు చేయడం పై అవగాహన కల్పించామన్నారు. అలాగే 50 శాతం సబ్సిడీపై వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు సస్యరక్షణ పరికరాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు, నూనె గింజల అభివృద్ధి పథకం, జాతీయ ఆహార భద్రత మిషన్ కింద 50 శాతం సబ్సిడీపై వివిధ రకాల పురుగుల, తెగుళ్ల మందులు పంపిణీ వంటి అంశాల గురించి చర్చించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బుధవారం టక్కోలు రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్రామాల రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రణాళికపై చర్చించడం జరుగుతుందన్నారు. టక్కోలు పరిధిలో సాగవుతున్న నూనె గింజలు, పప్పు దినుసుల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రాబోయే ఖరీఫ్ లో నూనె గింజలు, పప్పు దినుసులు చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచుటకు ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, పురుగు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఉత్తమ యాజమాన్య పద్ధతులు, ధ్రువీకరణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే రమేష్ రెడ్డి, ఏపీ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ ప్రతినిధి ఆకుల వంశీ, శివ ఫణీంద్ర పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, డాక్టర్ వై.వి రామమునిరెడ్డిలు ప్రారంభించారు. కొనిరెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సర్కిల్లో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రతి ఏడాది మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం ఎంతో హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి, పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

స్టేట్ డైరెక్టర్‌గా సుదర్శన్ శర్మ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సలహా సంఘం, క్రమశిక్షణ సంఘ స్టేట్ డైరెక్టర్ గా బందాత్తుకూరు సుదర్శన్ శర్మను ఆ సంఘ స్టేట్ ప్రెసిడెంట్ సతీష్ శర్మ, ఛైర్మెన్ దుర్గా ప్రసాద్ నియమించారని సుధర్శన్ శర్మ మంగళవారం సాయంత్రం పాత్రికేయులకు తెలిపారు. ఏలూరు నగరంలోని అంబికా బ్యాలెన్స్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా స్టేట్ డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. ఇందులో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నికున్నారన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ సంఘ నాయకులతో, సభ్యులతో మంచి సంబంధాలు కలిగి ఉండే వారికి సమాజపరంగా మంచి గుర్తింపు ఉంటుందని స్టేట్

ప్రెసిడెంట్ సతీష్ శర్మ, ఛైర్మెన్ దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. స్టేట్ డైరెక్టర్‌గా ఎన్నికైన బందాత్తుకూరు సుదర్శన్ శర్మకు శాలువా కప్పి విలువైన మెమెంటో అందజేసి అందరి సమక్షంలో అభినందించి ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాయకులకు, సభ్యులకు సుధర్శన్ శర్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

అగ్నిప్రమాదాల నివారణపై చైతన్యం తీసుకొస్తున్న ఫైర్ సిబ్బంది

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మనల మనం ఎలా రక్షించుకోవాలి అని స్థానిక ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ముద్రించిన కరపత్రాలను ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది ప్రజలకు,దుకాణ యజమానులకు అందజేసి అవగాహన పెంచారు. అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమైన రెండవ రోజు మంగళవారం ఉదయం రైల్వే స్టేషన్ రోడ్డు,రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో ప్రచార కార్యక్రమాలను చేపట్టారు.అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో మంటలను ఆర్పే విధానాన్ని అగ్నిమాపక సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా విద్యార్థులకు, ప్రజలకు చూపించి అవగాహన పెంచారు.ప్రచార కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఎల్ఎఫ్ వెంకట సుబ్బయ్య, కిరణ్ కుమార్, డిఓపి శేషయ్య, నవీన్ కుమార్, ఎఫ్ఎం ప్రదీప్ కుమార్, ఎం గురుప్రశాంత్,వి సురేష్, హెంగార్డులు జివి రాజు, పవన్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరైన మహిళా వైద్యాధికారి

విశాలాంధ్ర-సిద్దవటం: మండలంలోని పి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మహిళా వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి మంగళవారం విధులకు గైర్హాజరయ్యింది. ఉదయం 10 గంటలకు కావస్తున్న వైద్యాధికారి రాకపోవడంతో స్థానిక వైద్య సిబ్బంది రోగులకు మందు బిళ్లలు అందించారు. పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు ఉండగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి 104 వైద్య సేవలలో వెలుగు పల్లిలో విధులు నిర్వహిస్తున్నారు. మరో డాక్టర్ రంగలక్ష్మి విధుల్లో లేకపోవడంతో డాక్టర్ ఎక్కడ అని సిబ్బందిని విచారించగా ఆమె కడప,డీఎంహెచ్వో కార్యాలయంలో మీటింగ్‌లో ఉందని తెలియజేశారు. డాక్టర్ రంగలక్ష్మి విధులకు తరచూ దుమ్మా కొడుతుందని జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు వైద్యశాలలో పనిచేస్తూ తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు తెలియజేశారు. మహిళా వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి విధుల తీరుపై డిఎంహెచ్ఓ నాగరాజును వివరణ కోరగా మంగళవారం తమ కార్యాలయంలో ఏ ఒక్క వైద్యాధికారికి కూడా మీటింగ్ నిర్వహించలేదన్నారు. డాక్టర్ రంగలక్ష్మి విధులకు గైర్హాజరైన విషయాన్ని పూర్తిగా విచారించి ఆమెపై తగు చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ నాగరాజు తెలియజేశారు.

పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.62కోట్లు మంజూరు

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని సంకేపల్లె వద్ద పెన్నా నదిపై బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రభుత్వం 62కోట్లు మంజూరు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 2014-2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి నిర్మాణం కొరకు 34కోట్లు మంజూరు కావడంతో అప్పట్లో పనులు ప్రారంభం అయ్యాయి. ప్రారంభ దశలోనే పెన్నానదికి వరద నీరు చేరడం, గండికోట ప్రాజెక్ట్ వెనుక జలాలు ఆ ప్రాంతం సమీపంలోకి చేరడంతో పనులకు ఆటంకం ఏర్పడింది. అనంతరం 2019 ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రాజెక్టు పనులు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. దీంతో పెన్నానదికి అవతల వైపు ఉన్న 10గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన కొండాపురంలోకి చేరుకోవాలంటే సుమారు 60కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో ప్రజలు ఎంతో వ్యయ, ప్రయాసాలతో ఇబ్బందులు పడ్డారు. మళ్లీ తిరిగి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో జమ్మలమడుగు శాసనసభ్యులు సి.ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి వంతెన నిర్మాణం ప్రాంతంను పరిశీలించి అధికారులు, కాంట్రాక్టర్‌తో నిర్మాణ పనుల గురించి చర్చించారు. అక్కడ రైతుల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో చర్చించారు. పాత అంచనాలతో నిర్మాణ పనులు చేసే పరిస్థితి లేకపోవడంతో కొత్త ధరల ప్రకారం రూ.62కోట్ల వ్యయంతో పనులు ప్రారంభంనకు నిధులు మంజూరుకు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, ఇంచార్జ్ భూపేష్ రెడ్డిలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు అయ్యాయి. త్వరలో పనులు ప్రారంభం అవుతాయని అధికారులు తెలియజేశారు.

ప్రాణం తీసిన ఈత సరదా

- సగిలేరు డ్యామ్‌లో మునిగి విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-అట్లూరు: మండలంలోని కమలకూరు సగిలేరు డ్యామ్ లో ఈత సరదా ఓ విద్యార్థి ప్రాణాలను బలి తీసుకుంది. విద్యార్థి బంధువులు, తల్లి తెలిపిన వివరాల మేరకు అట్లూరు మండలంలోని కమలకూరు గ్రామానికి చెందిన చిట్టి బోయిన. సుభద్ర, చిట్టి బోయిన. సిద్దయ్య అలియాస్ శివ ప్రసాద్ లకు ముగ్గురు సంతానం ఒక అబ్బాయి , ఇద్దరు కుమార్తెలు, రెండవ కుమార్తె స్వగ్రామంలో జడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతూ తన తమ్ముడితో స్నేహితులతో సరదాగా మంగళవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో సగిలేరు డ్యాంలోకి తన తమ్ముడితో సరదాగా ఈత కొడుతూ తేజస్విని 14 (వయస్సు) వీపుకు కట్టుకున్న క్యాన్ జారిపోవడంతో ఒక్కసారిగా నీటిలోకి మునిగిపోయింది. ఈ విషయాన్ని తమ్ముడు డ్యాం సమీపం పొలంలో ఉన్న మూగి తాతకు సైగలు ద్వారా తెలపడంతో డ్యాం వద్దకు వెళ్లి నీటిలో వెతికి తీసేసరికి అప్పటికే మృతి చెందింది. ఈ సంఘటన గ్రామంలో విషాదఛాయలు అముకున్నాయి. తేజస్విని తండ్రి బ్రతుకు తెరువు కోసం కువైట్ కి వెళ్ళాడు. తన కుమార్తె మృతి మృతి చెందిన విషయాన్ని చరవాణి ద్వారా తెలుసుకుని బోరున విలపించారు. తండ్రి కువైట్ నుండి నేడు బుధవారం స్వగ్రామానికి చేరుకొని దహన క్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

పాల్ ప్రకాష్ బిషప్‌కు సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: కడప మెత్రాసనానికి, రోమన్ క్యాథలిక్ మిషన్ అధినేత రోమ్ నగరం,వాటికన్ సిటీకి చెందిన పరిశుద్ధ ప్రాన్సిస్ పొప్ గారి దూత సున్సియో లియో పోల్డ్ గిరిలి. మరియు తెలుగు కతోలిక ఆర్చ్ బిషప్ కార్డినల్ పూల అంతోని గారిచే అభిషేకం పబడిన సగినాల పాల్ ప్రకాష్ బిషప్ గారిని పులివెందుల పునీత జోజప్ప గారి దేవాలయం. పులివెందుల విచారణ గురువులైన రెవరెండ్ ఫాదర్ ఆరోగ్య స్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, సంఘ పెద్దలు దమయన్ రెడ్డి, చిన్నపరెడ్డి, భూషణం, రాయపరెడ్డి, ఎక్సలెంట్ నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కుమార్ చిన్నపరెడ్డి,

మాధవరెడ్డి, లాజర్, ఏసేపు, ప్రభాకర్, స్వామిదాసు, మేరీదాసు,. పేతురు, మధు, కుమార్, ప్రసాదు, ఉపదేశి బాబు పులివెందుల విచారణ తరుపున అభినందనలు తెలియజేసి, ఘనంగా పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. మీరు కడప జిల్లా చిత్తూరు జిల్లాలకు ఎన్నుకోబడిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వీల్‌చైర్ వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు మంగళవారం మదూరు ఖగేశ్వర్ వీల్‌చైర్‌ను వితరణ అందించారు. ఆస్పత్రికి వచ్చే రోగులు నడవలేని వారు పడుతున్న ఇబ్బందులను చూసి ఈ వీల్‌చైర్‌ను అందజేశానని ఖగేశ్వర్ ఈ సందర్భంగా తెలిపారు. మానవతా హృదయంతో తన వంతు కృషిగా ఒక వీల్ చైర్ ని అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఆర్ఎంఓ నవీన్ కుమార్, ఆర్థో సర్జన్ పవన్ కుమార్ బాబులు ఖగేశ్వర్‌ను అభినందించారు.

ముస్లింల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ ముస్లిం పక్షపాతి అని నూర్ భాషా సంఘ అధ్యక్షులు రసూల్, జిల్లా వైఎస్సీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ ఖాదర్బాషా, ముతవళీలు బాషా హమీద్, షబ్బీర్, అక్బర్, నూర్, మురారి చింతల సర్పంచ్ బాబా హుస్సేన్, కో ఆప్షన్ ఎంపీ టీసీ రజాక్ బాబావలి, బాదుల్లా, ఇలియా జ్‌లు కొనియాడారు. పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు బిల్లులను వెనక్కి తీసుకోవాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15,16,24 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛ

ను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వ స్తున్న నల్ల చట్టాలు వలన ముస్లిం, క్రిష్టియన్, ఇతర మతస్తులను గాయపరచే విధంగా ఉందన్నారు. లౌకిక వాదులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దురాగతాలపై సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఎంపిలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ముస్లిం ప్రజల ఆందోళనకు గురి చేస్తున్న వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన వైఎస్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ముస్లిం సంఘాలురుణపడి ఉంటాయని తెలిపారు.

ముగిసిన అంకమ్మ తల్లి మండల పూజలు

విశాలాంధ్ర -యర్రగుంట్ల: స్థానిక నడిఊరు లో నూతనంగా పునఃనిర్మించిన శ్రీ అంకమ్మ తల్లి (పార్వతీమాత) దేవాలయంలో మంగళ వారం మండల పూజలు ముగిశాయి. గత నెల 3వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా పార్వతీమాత విగ్రహ ప్రతిష్ట జరిగింది. నాటి నుండి నేటి వరకు మండల పూజలు ఘనంగా జరిగాయి. మం గళవారం మహాలింగార్చన, ఏకాదశ రుద్రా భిషేకం, మంగళహారతి వంటి పూజలు ఆల య ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ, ఆయన కుమారుడు కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పండితుల సహకారంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

కూటమి నాయకులు మట్టి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలి

- తహశీల్దార్‌కు వైసిపి వినతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో కూటమి నాయకులు మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకట్ట వేయాలని తహశీల్దార్ నజీర్ అహ్మద్‌కు మంగళవారం వైసిపి విన్నవించింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి, వైసిపి నాయకులు వెన్నపూస ప్రతాప్ రెడ్డి ,రాజుల వివేకానంద రెడ్డి, రాజుల సుధీర్ రెడ్డి, వెన్నపూస రామ కేశవరెడ్డిలు మాట్లాడుతూ కూటమి పార్టీ నాయకులు చిన్న రంగాపురం పరిధిలో పిల్లిగుట్టల్లో మట్టి మాఫియా అడ్డూ అదుపూ లేకుండా ట్ అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారన్నారు. అక్రమ త్రవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చిన్నరంగాపురం సమీపంలో గల పిల్లిగుట్ట నుంచి అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ లక్షల రూపాయల విలువైన మట్టి రవాణా జరుగుతొందని, ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వ

సూలు చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.నూతన గృహ నిర్మాణాలకు ఈ మట్టిని ఉపయోగిస్తుంటారు వారి అవసరాలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర ట్రిప్ ట్రాక్టర్ కు సామాన్యుల చెంత రూ.2000 ల నుంచి రూ.3వేల వరకు డబ్బులు కాజేస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోందని ఎలాంటి అనుమతులు లేకపోయినా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల రూపాయలు విలువైన మట్టిని తరలిస్తున్నారన్నారు. వైఎస్ఆర్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని వెల్లడించారు.

పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనరు రాముడు సూచించారు. ఆ మేరకు ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సచివాలయాల అడ్మిన్,అమెనిటి,వెల్ఫేర్ సెక్రటరీలతో సమావేశమయ్యారు. 'ఆస్తి పన్ను పూర్తి మొత్తం చెల్లించిన గృహ యజమానులకు ప్రభుత్వం కల్పించిన 5శాతం పన్ను రాయితీ గురించి అలాగే పాత బకాయిలు ఏక కాలం లో చెల్లించిన వారికి వడ్డీ మొత్తం లో 50శాతం రిబేటు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వారి నుంచి ఆస్తి పన్ను చెల్లించేలా కృషి చేయాలన్నారు. అనధికార కొళా

యిలను రెగ్యులర్ చేయిస్తూ నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. .ఆస్తి పన్ను, నీటి పన్ను నిర్దేశించిన సమయంలో కచ్చితంగా వసూలు చేయాలన్నారు. విధుల యందు నిర్లక్షం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ముని కుమార్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించేందుకు క్యూ కడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి, రెండవ అర్ధ సంవత్సర ఆస్తి పన్ను ఏకమొత్తంలో చెల్లించే వారికి 5శాతం రాయితీ కల్పించిన నేపథ్యంలో తమ పన్నులు చెల్లించేందుకు స్థానిక పురపాలిక కార్యాలయం వద్దకు ప్రజలు క్యూ కడుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఒకేదఫా చెల్లించే వారికి వడ్డీలో 50శాతం మాఫీ కల్పించిన సంగతి విదితమే. ఈ రెండు అవకాశాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రయోజనం పొందాలని కమిషనర్ శేషఫణి సూచనల మేరకు యంత్రాంగం పురవాసులకు అవగాహన కల్పిస్తున్న విషయం విదితమే. ఈ అవకాశం ఈ నెల 30వ తేదీ వరకు ఉన్న కారణంగా పన్ను వసూళ్ల ఊపందుకుంటాయని యంత్రాంగం భావిస్తోంది.

కడప రిమ్స్ ఆవరణంలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కడప: కడప నగరం రిమ్స్ ఆవరణంలో ఉన్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 ను ప్రవేశపెట్టినది, ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, మానసిక వ్యక్తుల కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, మందులను సకాలంలో వాడి వ్యాధి తీవ్రతను తగ్గించుకోవాలి, పరిసరాలను, జీవన పరిస్థితులు, భద్రత, భద్రత ఆరోగ్యం మరియు పరిశుభ్రత ఆహారం, మౌలిక సదుపాయాలను, వార్డులను ప్రత్యేకంగా పరిశీలించారు, తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయ ము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రాము డు, డాక్టర్లు వంశీకృష్ణ సురేష్, సాహిద్ భాష, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, మనోబంధు ఫౌండేషన్ రీజనల్ కోఆర్డినేటర్ శివారెడ్డి, మనోబంధు ఫౌండేషన్ అడ్వైజర్ మెంబర్ డాక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

విశాలాంధ్ర-కలసపాడు: మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత పామురి బాలిరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ హాజరై పెళ్లికూతురు అన్న పూర్ణిమను ఘనంగా దీవించారు. ముందుగా గ్రామంలోని రామాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లి కూతురు చేతులు మీదుగా తాంబూలాన్ని స్వీకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రంతు, కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోపవరం వెంకటరామిరెడ్డి, ఎల్ఐసి నారాయణరెడ్డి, వెంకటేశ్వర వైన్స్ యజమాని పాలకొలను రమణారెడ్డి, రాజుపాలెం యువ నాయకుడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా కోసం బోర్లు: కమిషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక నగర పంచాయతీ పరిధిలో ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని పలు ప్రాంతాల్లో నీటి సరఫరా మెరుగుకు బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ శేషఫణి తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, క్రాంతి నగర్, వినాయక నగర్, ప్రకాశ్ నగర్, మటన్ మార్కెట్ ప్రాంతాల్లో ఒక్కొక్కటి చొప్పున మరో 5చోట్ల మొత్తం 10 బోర్లు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ వివరించారు. ఒక్కో బోరు ఏర్పాటుకు రూ.4లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రెండు బోర్లకు డీఎంఎఫ్ నిధులు, మరో 8 బోర్లకు ఇటీవల ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మంజూరు చేయించిన ప్రత్యేక నిధులు రూ.3కోట్ల నుండి ఖర్చు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచనల మేరకు బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు శేషఫణి వివరించారు.

మరుగుదొడ్డి నువ్వెక్కడ?

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగర పాలక సంస్థ కార్యాలయం అతి సమీపంలో నగరపాలక సంస్థ వారు ఏర్పాటుచేసిన మరుగుదొడ్డికి దారి సూచిక బోర్డును చూసి పలువురు మరుగుదొడ్డికి ఎలా వెళ్లాలో అర్థం కాక ఇబ్బందులకు ఎదురవుతున్నారు. అదే ప్రాంతంలో అన్న క్యాంటీన్ ఉండడంతో అక్కడికి భోజనానికి వచ్చే బయట వ్యక్తులు బోర్డును చూసి ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఆ మరుగుదొడ్డుకు అన్న క్యాంటీన్‌కు దగ్గరలో దారిని ఏర్పాటు చేస్తే క్యాంటీన్ కు వచ్చే వాళ్లకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఏది ఏమైనా పదిమందికి ఉపయోగపడే ఈ మరుగుదొడ్డికి దారి కల్పిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. అధికారులు గమనించి మరుగుదొడ్డికి దారి ఏర్పాటు చేస్తే

అన్నా క్యాంటీన్ వారికే కాకుండా ఎక్కువమంది ఒక్క మల మూత్ర విసర్జన చేస్తున్నటువంటి వారికి ఇది ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సుందరయ్య కాలనీలో కార్డన్ సెర్చ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: పోరుమామిళ్ల సీఐ డి.శ్రీనివాసులు, ఎస్ఐ ఆర్వి కొండా రెడ్డి, కాశినాయన ఎస్ఐ హనుమంతు పోరుమామిళ్ల సర్కిల్ సిబ్బంది అందరితో కలిసి మంగళవారం తెల్లవారుజామున పోరుమామిళ్ల టౌన్‌లోని సుందరయ్య కాలనీ నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆ కాలనీలో గంజాయి గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు గుర్చి సోదా చేయడం జరిగింది. తర్వాత ఎటువంటి రికార్డ్స్ లేని వాహనాలను చెక్ చేసి 6 బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కాలనీవాసులతో మీటింగ్ నిర్వహించి ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఈ ఏరియాలో కనిపించినట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలి అని, రికార్డ్స్ లేని వాహనాలు కొనవద్దని, సైబర్ క్రైమ్, రోడ్డు ఆక్సిడెంట్ల గురించి అవగాహన కలిగించడం జరిగింది.

మడగలం లక్ష్మమ్మ మృతి బాధాకరం

విశాలాంధ్ర-రాజంపేట: మండలంలోని మదన గోపాలపురం, కే బోయినపల్లి ఎంపీటీసీ మధుబాబు మేనత్త మడగలం లక్ష్మమ్మ ఆకస్మిక మృతి బాధాకరమని రాజంపేట ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇసుకపల్లికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులైన ఎంపీటీసీ మధుబాబును పరామర్శించి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరి వెంట అన్నమాచార్య కళాశాల వైస్ చైర్మన్ చొప్పా యల్లా రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ రెడ్డయ్య, మల్లికార్జున రాజు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ జోన్ అధ్యక్షులుగా రామసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-కడప: రాయలసీమ జోన్ అధ్యక్షులుగా పి.జే. రామ సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. ఈయన పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాయలసీమ జోన్ (కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం) వైఎస్ఆర్ జిల్లా కడప వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు ఎంపిహెచ్ఈఓ పని చేస్తున్నారు. పిజె రామ సుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా కడపలో జరిగిన వైద్య ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆస్కారావు, ప్రధాన కార్యదర్శి, జే. అహరున్ సమక్షంలో ఎన్నికలు జరిపించారు. అందులో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.డి.కె. సాగర్ హాజరైనారు. పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ జోనల్ ఉద్యోగ సమస్యల పైన మరియు ఫీల్డ్ సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ రద్దు పైన, యూనియన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని రామసుబ్బారెడ్డి తెలిపారు.

చర్మకారుల స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడుతాం

- ఆ స్థలంలో లెదర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తాం
- ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్

విశాలాంధ్ర-బద్వేలు: నియోజకవర్గంలోని ఏడు మండలాల మాదిగ చర్మకారులకు చెన్నంపల్లి పొలం 1580 – బి పొలం 3ఎకరాల 64సెంట్లలో లెదర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి ఫుట్ పైన చెప్పులు కుట్టుకునేవారికి కామన్ ఫెసిలిటీ సెంటర్ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేపిస్తామని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గన్నేపాటి మల్లేష్ పేర్కొన్నారు. మంగళవారం బద్వేల్ పట్టణంలోని ఆర్అండ్బి బంగ్లాలో మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ గూడూరు రాజశేఖర్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి చెన్నంపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 15 80లో ఉన్నటువంటి మూడెకరాల 64సెంట్లు స్థలాన్ని కబ్జా కాకుండా చూసి మాదిగ పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తానని లెదర్ పార్కును ఏర్పాటు చేసి చర్మకార శుద్ధి ఏర్పాటు చేయడం చెప్పులు తయారు చేయడం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత మాదిగ నిరుద్యోగ విద్యార్థులకు ఉపాధి అవకాశము కల్పిస్తామని పేర్కొన్నారు. లెదర్ పార్కు ఉన్నటువంటి స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కబ్జా కాకుండా చూసి ఆ స్థలాన్ని సద్వినియోగం అయ్యేవిధంగా కృషి చేస్తానని త్వరలో లెదర్ పార్క్ నిధులు కేటాయించుటకు కృషి చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సీనియర్ నాయకులు ఓ ఎస్ వి ప్రసాద్ ముండ్లపాటి పిచ్చయ్య కమలాపురం బాలయ్య దళిత వేదిక జిల్లా నాయకులు ఓబయ్య కోడూరు ఓబయ్య నాగిపోవు ప్రసాద్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు. విలేకరుల సమావేశానంతరం స్థలాన్ని పరిశీలించి ఆర్డీవో తోను ఎమ్మార్వో తోను మాట్లాడి స్థలము కబ్జా కాకుండా చూడాలని కోరారు.

21న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-వల్లూరు: ఈనెల 21వ తేదీన సోమవారం ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 20వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించవలసి ఉండగా ఈస్టర్ పండుగ రావడంతో రాష్ట్ర ప్రభుత్వం 21వ తేదీకి పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి 21వ తేదీ ప్రవేశ పరీక్ష ఉదయం 8 గంటలకు విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ వర్గీకరణ అమలుకు ఉద్యమ కార్యాచరణ: ఎంఆర్పీఎస్

విశాలాంధ్ర-పులివెందుల: ఎస్సీ వర్గీకరణ అమలుకు ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ అన్నారు. పులివెందులలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో షెడ్యూల్ కులాల వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని గత సంవత్సరం 2024 ఆగస్టు 1 తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చిందన్నారు., ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 27/ 11/ 2024 న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఏర్పాటుచేసి వంద రోజుల పాటు సుదీర్ఘంగా షెడ్యూల్ కులాల పైన అధ్యయనం చేసి కమిషన్ మార్చి 11వ తేదీన ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారన్నారు. దీనిపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం నియమించిందని, ఆ మేరకు రోస్టర్ విధానములో మాదిగలకు సమన్యాయం చేయాలని మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేసిన బీసీ జనార్దన్ రెడ్డి, డాక్టర్ సత్య కుమార్ యాదవ్, డోల బాల వీరాంజనేయ స్వామికి విజ్ఞప్తి చేశామన్నారు. ఇలా ఉండగా 30 సంవత్సరాలు మాదిగలు వర్గీకరణ సాధన కోసం పోరాటాలు చేసి ఎంతోమంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయిన జనాభా నిష్పత్తి ప్రకారం రావలసినంత రిజర్వేషన్లు దక్కకపోవడం బాధాకరమన్నారు. ఏగ్రూపు ఉపకులాల వారికి 1శాతం 1శాతం బిగ్రూపు ఉపకులాల వారికి 6శాతం 6శాతం సిగ్రూపు ఉపకులాల వారికి 8శాతం చేసే విధంగా రోస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం సరికాదన్నారు. వీటిని సవరించేందుకు క్యాబినెట్లో చర్చించాలని కోరుతూ ఈ నెల 21వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమానికి జిల్లాల వారీగా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డప్పు చర్మకారుల రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి రామయ్య గారి కృష్ణమూర్తి, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు చాపాటి బాల నరసింహులు మాదిగ, బలపనూరు భార్గవ మాదిగ, భీమన్న మాదిగ, ఉల్లిమిళ్ళ గంగులయ్య మాదిగ, అచ్చివెల్లి రామకృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దంత వైద్య కళాశాల పీజీ విద్యార్థిని ప్రతిభ

- విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న

విశాలాంధ్ర-కడప: కడపలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాల రిమ్స్లోని పిజి విద్యార్థినీ ప్రతిభ చూపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కంసర్ వేటివ్ డెంటిస్ట్రీ ఎండో డాంటిక్స్ (ఐసిడిఇ) ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా ఎండో ధాంటిక్ విభాగానికి సంబంధించిన పిజి విద్యార్థులకు విద్యా సంబంధించిన ప్రతిభను కనపరుచుటకు పోటీలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా 2025 సంవత్సరానికి గాను కార్యక్రమమును ఆగ్రాలో జేపీ కన్వెన్షన్ సెంటర్లో ఈనెల 4 నుండి 6వ తేదీ వరకు నిర్వహించారు. ఇందులో కడప ప్రభుత్వ దంత వైద్య కళాశాల ఎండో ధాంటిక్స్ విభాగం పిజి విద్యార్థిని డాక్టర్ స్నేహ జంగటే అద్భుత ప్రతిభ కనపరిచి కాంపిటేటివ్ పేపర్ విభాగంలో(కేర్ రిపోర్ట్) ద్వితీయ బహుమతి సాధించారు. వారిని విభాగపు అధ్యాపకులు డాక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ సుందర్, డాక్టర్ దుర్గా భవాని, డాక్టర్ పవనకుమార్, డాక్టర్ తేజశ్రీ రాథోడ్, డాక్టర్ తిరుపతి నాయుడు, సరైన మార్గ దర్శకాలు అందించి పోటికి సిద్ధం చేశారు. పిజి విద్యార్థిని డాక్టర్ స్నేహను ప్రభుత్వ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జోత్స్న ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా ముగిసిన అసర్ల గంగమ్మ జాతర

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పేరంపల్లి గ్రామంలో వెలసిన ఏటిగడ్డ ఆసర్ల గంగమ్మ జాతర మంగళవారం మైలు తిరుణాలతో ముగిసింది. మహిమాన్విత శక్తి కలిగిన గ్రామ దేవతగా, పిలిస్తే పలికే దైవంగా కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న ఆసర్ల గంగమ్మను దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సోమవారం అర్ధరాత్రి విద్యుత్ వెలుగులతో అలంకరించిన చాందినీబండ్లు, కుంకుమ బండ్లు ఆలయ ప్రదక్షిణతో భక్తులకు కనువిందు చెయ్యగా, డప్పువాయిద్యాలు, కోలాటాలు, బాణసంచా, గీతాలవన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మంగళవారం ఉదయం మహిళలు అలంకరించిన బోనాలను అమ్మవారికి సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. చివరిగా అసోధుని కథతో జాతర మహోత్సవానికి ముగింపు పలికారు.

వైభవోపేతంగా అంబేడ్కర్ శోభాయాత్ర

విశాలాంధ్ర-మదనపల్లె: భారత రాజ్యాంగ శిల్పి, ఆధునిక భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 134వ జయంతి వేడుకల్లో భాగంగా, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణంలో నిర్వహించిన "అంబేడ్కర్ శోభాయాత్ర" అత్యంత వైభవోపేతంగా జరిగింది. రాత్రి 8 గంటలకు స్థానిక మిషన్ కాంపౌండ్ వద్ద బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్తో కలిసి, దళిత సంఘర్షణ సమితి (డిఎస్ఎస్) కర్ణాటక రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేష్ దంపతులు జెండా ఊపి అంబేడ్కర్ శోభాయాత్రను ప్రారంభించారు. విద్యుత్ దీపాలతో, ప్రత్యేకంగా అలకరించిన ట్రాక్టర్ మీద అంబేడ్కర్ చిత్రపటంతో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ శోభాయాత్ర పిల్లనగ్రోవి నృత్యం, లంబాడి నృత్యం, కోలాటం, చెక్కభజన, డప్పులు, మేళతాళలతో కన్నుల పండుగలా సాగింది. చిత్తూరు బస్టాండ్, టౌన్ బ్యాంక్ సర్కిల్, బెంగళూరు బస్టాండ్, అనిబిసెంట్ సర్కిల్, బెంగళూరు రోడ్డు మీదుగా కాలనీ గేట్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వరకూ అంబేడ్కర్ శోభాయాత్ర నిర్వహించారు. పుర విధుల్లో అంబేడ్కర్ శోభాయాత్రకు ఘన స్వాగతం లభించింది. పోలీసులు పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్రకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్ణాటక డిఎస్ఎస్ నేత వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థిగా, అత్యుత్తమ అధ్యాపకుడిగా, అత్యున్నత విద్యావేత్తగా, ప్రపంచ మేధావిగా, మానవ హక్కుల నాయకుడిగా, విశ్వ విజ్ఞానిగా, ఆధునిక భారత నిర్మాతగా అంబేడ్కర్ అందించిన బహుముఖ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు రాష్ట్ర నాయకులు నీరుగట్టి రమణ, టిఎ పీర్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్ల బయన్న, రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కోనేటి దివాకర్, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు నాగానాయక్ లతోపాటు వీసీకే, స్థానిక నాయకులు డాక్టర్ గంగాద్రి, మలారి గిరిబాబు, సొన్నికంటి రెడ్డెప్ప, రవిశంకర్, రెడ్డిప్రసాద్, ఇర్ఫాన్ పఠాన్, తలారి కృష్ణ, గంగాధర్, జనార్ధన్, వై. చిన్నా, కళ్యాణ్, రాజేష్, సురేష్, జివి రమణ, తెట్టు శ్రీనివాసులు, కార్పెంటర్ రవి, అన్వేష్, అభి, శరత్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ అనీమియా రక్తపరీక్షలు చేయించుకోవాలి

● డాక్టర్ కావ్య గంధ

విశాలాంధ్ర-కలికిరి: 15సికిల్ సెల్ అనీమియా రక్తపరీక్షలు ఎస్టి కాలని లోని ప్రజలు అందరు చేయించుకోవాలని మేడి కుర్తి పిహెచ్సి వైద్యులు డాక్టర్ కావ్య గంధ, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్టి కాలనీలో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హజరైన ప్రజలకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ వ్యాధి వారస్వత్వంగా వచ్చే ఎర్ర రక్తకణముల వ్యాధి. ఈ జబ్బు తల్లిదండ్రుల నుండి జన్యుపరంగా పిల్లలకు వస్తుంది. సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి లక్షణాలు రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారడం, తీవ్రమైన వళ్ళు నొ ప్పులు, కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడం లో కష్టం, అలసట, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గర్భ ధారణ సమయం లో సమస్యలు, అవయవ వైఫల్యం, పెరుగుదల సమస్యలు. ఈ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతీ ఆరోగ్య కార్యకర్త దగ్గర పరీక్ష కిట్స్ అందుబాటులో ఉన్నాయి. ఒక్క చుక్క రక్తం తో పరీక్ష చేసుకోవచ్చు. సున్నా నుండి 40సంవత్సరాల లోపు గిరిజనులు పరీక్షలు చేసుకోవాలి. వ్యాధి నిర్ధారణ ఐతే హైడ్రాక్సీ యూరియా మాత్రలు తో పాటు ఫోలిక్ ఆసిడ్ మాత్రలు కూడా ఇవ్వడం జరుగుతుం ది. అవసరం ఐతే రక్తం ఎక్కించాలిసి వస్తుంది. వ్యాధి యొక్క స్థాయి ని బట్టి ఎము క మజ్జ మార్చబడుతుంది అన్నారు. అనం తరం డెంగీ, మలేరియా, టిబి, వడ దెబ్బ, లెప్రసీ, పౌష్టికాహారంపై కూడా అవగాహన కల్పించి ప్రజల చేత నినాదాలు చేస్తూ ఫ్లేకార్డ్స్ ప్రదర్శన చేయడం జరిగింది. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కావ్య గంధ, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ఎంఎల్హెచ్పి సైరా బాను, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్తలు అరుణ, ధనలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త తిరుమల, 104సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వేముల గంగమ్మ నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: మండలంలోని గొందిపల్లి గ్రామానికి చెందిన వేముల గంగమ్మ(70 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారుడు ఓబులేసు, కుమార్తె లు లక్ష్మీదేవి, నారాయణమ్మ, శ్యామల, కోడలు లక్ష్మీదేవి, అల్లుళ్ళు సుబ్బారాయుడు, సుధాకర్, నారాయణ స్వామి, మనవడు గణేష్, మనవరాళ్లు నిరోషా, శ్వేతలు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానంపై అవగాహనా కలిగి 7093204537 లేదా 9866727534 లకు సమాచారం ఇచ్చి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతుంది ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చిన వారవుతారని కావున ఈ బృహత్కార్యానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్ర దానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

రిమ్స్ డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-కడప: కడప నగర శివారులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రిమ్స్ హాస్పిటల్ ఓపి విభాగము నందు ఉన్న క్యాంటీన్ మూసివేయడం వలన పేషెంట్లు తో పాటు వస్తున్న సపోర్టర్స్‌కు, జూనియర్ డాక్టర్స్, నర్సులు కు అక్కడ క్యాంటీన్ లేనందు వలన టీ, టిఫిన్ చేసేటందుకు చాలా ఇబ్బంది కరంగా ఉంది. కనుక మీరు దయవుంచి అతి త్వరగా ఈ క్యాంటీన్ తో పాటు మిగతా క్యాంటీన్ కూడా ఓపెన్ టెండర్ల ద్వారా పిలిచి క్యాంటీన్ ఓపెన్ చేయవలసినదిగా మిమ్మల్ని కోరుచున్నాం. అదేవిధంగా మిగతా హెూటల్స్ కూడా టైం అయిపోయి ఉంటే వాటిని కూడా టెండర్లు పిలవాలని కడప నగర. టిడిపి. ఉపాధ్యక్షుడు, ఆ ఏరియా 15వ డివిజన్ ఇంచార్జి కొండా సుబ్బయ్య జిజిహెచ్ రిమ్స్ డిప్యూటీ కలెక్టర్‌ని కోరడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి మేము కూడా కలెక్టర్ గారితో ఒకసారి మాట్లాడి ఆయన ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. దానికి మేము కూడా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేరుకురిని కలిసి ఒక వినతి పత్రం ఇస్తాము. కనుక అతి త్వరగా నిర్ణయం తీసుకొని టెండర్ వేయవలసిందిగా కొండా సుబ్బయ్యకోరారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగులోకి 16వ శతాబ్దం నాటి వీరగల్లు

విశాలాంధ్ర-మైదుకూరు: మున్సిపాలిటీ పరిధిలోని శెట్టి వారిపల్లి గ్రామంలో 16శతాబ్దం కాలంనాటి వీరగల్లును వెలుగులోకి తెచ్చినట్టు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరగల్లు విగ్రహంలో వీరుడు కుడి చేతిలో కత్తి, ఎడమ చేతిలో సంగీత వాయిద్య పరికరాన్ని పట్టుకొన్నట్లు ఉందని చెప్పారు. విగ్రహంపై భాగంలో కొన్ని జంతువులు చిత్రీకరించబడ్డాయన్నారు. వీరుని యొక్క క్రింది భాగంలో ఒక రేసు కుక్క చెక్కబడి ఉందని తెలిపారు. గ్రామం పై ఏదేని దాడి జరిగినప్పుడు ఆ దాడిని ప్రతిఘటించి వీర మరణానికి గుర్తుగా ఈ వీరగల్లు విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ వీరుడు శైవ భక్తుడు. వీరమరణం పొందక ముందు తన ఎడమ చేతిలో ఉన్న సంగీత వాయిద్య పరికరాన్ని ఆడిస్తూ ,శివుని గురించి ప్రార్థిస్తూ తన్మయత్వం చెంది నాట్యం చేస్తున్నట్లుగా వీరగల్లు ఆనాటి కాలంలో చెక్కబడిందని ఆయన వివరించారు. ఈ వీరగల్లు విగ్రహం గురించి శెట్టివారిపల్లె గ్రామస్తులు కొప్పర్తి కిరణ్ కుమార్ రెడ్డి, కొప్పర్తి పార్థసారధి రెడ్డి (అమెరికా సాఫ్ట్వేర్ ఇంజనీర్) తనకు సమాచారం అందించారన్నారు. గతంలో వర్షాభావ పరిస్థితుల్లో భూమిలో ఉన్న ఈ వీరగల్లు విగ్రహాన్ని కొప్పర్తి బాల సుబ్బారెడ్డి అనే వ్యక్తి బయటకు తీసి పూజలు చేయటంతో వర్షాలు పడేవన్నారు. ఆ తర్వాత మరలా దీన్ని భూమిలో పాతిపెట్టే వారని తెలిపారు. రహదారి మరమ్మత్తులు, రహదారి విస్తరణ పనులు పలుమార్లు జరుగుతుండడంతో బాల సుబ్బారెడ్డి ఈ విగ్రహాన్ని మరల బయటికి తీసి పెట్టారని రమేష్ వెల్లడించారు. బాల సుబ్బారెడ్డి ప్రస్తుతం కాలం చెందారు. శెట్టి వారిపల్లె గ్రామం ప్రముఖ దంత వైద్య నిపుణులు కొప్పర్తి నారాయణరెడ్డి స్వగృహం ఎదురుగా ఈ విరగల్లు విగ్రహం ఉందని తెలిపారు. విగ్రహం గురించి ప్రముఖ స్తపతి, వాస్తు శిల్ప కళా వచస్పతి ఈమని శివనాగిరెడ్డికి తెలుపుగా ఆయన ఇది 16వ శతాబ్దం కాలం నాటిదని స్పష్టం చేశారని రచయిత చెప్పారు.

ప్రసిద్ధ రంగస్థల కళాకారులకు సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 16 జరుపుకునే తెలుగు నాటక రంగ దినోత్సవ సందర్భంగా జిల్లాకు చెందిన ప్రసిద్ధ రంగస్థల కళాకారులను సన్మానించినట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. కడప పట్టణం స్థానిక పెన్షనర్స్ ఆఫీసులో మంగళవారం ఉదయం 10గంటలకు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 2500 నాటకాల్లో విలక్షణమైన పాత్రలు పోషించి జిల్లాకే తలమానికంగా నిలిచి ఎన్నో అవార్డ్స్ సాధించిన ఎస్ మధుబాబు, పది సంవత్సరాల వయస్సులో నాటక రంగం ప్రవేశించి నటిగా తన నటనా వైభవంతో నంది, గరుడ, కళారత్న మొదలైన సత్కారాలు అందుకున్న అరుణకుమారి, నాటక రంగమే శ్వాసగా జీవిస్తూ భిన్నమైన ఎన్నో పాత్రలను ధరించి జీవం పోస్తున్న దాసరి సుధాకర్, కవిగానే కాకుండా రంగస్థల కళాకారునిగా తనకొక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, రంగస్థల కళాకారునిగా,కళా పోషకునిగా నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్న పి మల్లయ్యలను మా సంస్థ ద్వారా సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సన్మాన గ్రహీతలు స్పందిస్తూ తెలుగు నాటక రంగ దినోత్సవ సందర్భంగా జిల్లా రచయితల సంఘం వారిచే మేము ఈ సత్కారం స్వీకరించడం సంతోషాన్నిచ్చిందన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం రామ్మూర్తి నాయుడు, కోశాధికారి నూనె నాగేష్, సంయుక్త కార్యదర్శి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు మేకల సుబ్బరాయుడు, రాయుడు, బాబయ్య, బాలయ్య, లక్ష్మయ్య, వెంకటసుబ్బయ్య, విజయ కుమార్, గంగాధర్, నాగయ్య పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు అమెంబ్మెంట్ బిల్ 2025 రాజ్యాంగ వ్యతిరేకం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వక్ఫ్ బోర్డు అమెంబ్మెంట్ బిల్ 2025 రాజ్యాంగ వ్యతిరేకమని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష అన్నారు. మంగళవారం వారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు అమెంబ్మెంట్ బిల్ 2025 రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. ఆర్టికల్ 13, 14, 15, 21, 25, 26, 29, 30 300-ఎ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్నరాణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశామన్నారు. 16వ తేదీ దీనికి సంబంధించి హియరింగ్ కు వస్తుందన్నారు. ఆరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున వాదనలు వినిపిస్తారన్నారు. మొదటి నుండి ఈ బిల్లుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ వ్యతిరేకమని స్పష్టం చేసిందన్నారు. పార్లమెంట్ లో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని వైఎస్ఆర్సీపీ ఎంపీలకు విప్ కూడా జారీ చేశారనీ తెలిపారు. తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై టీడీపీ దుష్ప్రచారం చేయడం విడ్డూరం.. రెండు నాలుకల ధోరణి.. రెండు కళ్ళ సిద్ధాంతం ఎవరిది అనేది.. ఏ పార్టీ అనేది ప్రజలకు అందరికీ తెలుసన్నారు. ఈ చట్టంలో సవరణలు చేసేలా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. ఎక్కడా బిల్లులో చంద్రబాబు సవరణలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అలీ అక్బర్, జహీర్,డిష్ జిలాన్, మహమ్మద్ షఫీ,అస్మతుల్లా ఖాన్, నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్, మాజీ కార్పొరేటర్ పవర్ అల్తాఫ్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి జాఫుల్లా, నాయకులు జమీల్, రిజ్వాన్, రాయల్ బాబు, డాక్టర్ అస్గర్ అలీ ఖాన్, అక్బర్ అలీ, ఎండి అబ్దుల్లా, మాస్టర్ అహ్మద్, సలీం సాహెబ్, అబ్దుల్ సుభాన్, అల్లా బకాష్ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-బద్వేలు: అగ్నిమాపక వారోత్సవాలు 2025 సందర్భంగా రెండవ రోజు భాగంగా అగ్నిమాపక ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని ఫైర్ సిబ్బంది ద్వారా పలు రకాల విన్యాసాలతో అవగాహన కల్పించారు. బస్టాండ్ ప్రాంతంలోని కంట్రోలర్ ప్రసాద్ ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులకు అగ్ని ప్రమాదాల వారోత్సవాల పత్రికలను అందజేశారు. వారికి అగ్ని ప్రమాదాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించి, అగ్నిమాపక విన్యాసాలు చేసి వారోత్సవాల కరపత్రాలను పంచి, అగ్నిమాపక పరికరాల ప్రాముఖ్యతను తెలిపి, అదే విధంగా వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వివరిం చడమైంది. ఈ కార్యమంలో ప్రయాణికులు, పాత్రికేయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-యర్రగుంట్ల: అగ్నిమాపక వారోత్సవాల నేపథ్యంలో మంగళవారం కమలాపురం అగ్నిమాపక సిబ్బంది కరపత్రాలు పంపిణీ చేస్తూ అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో భయాందోళనకు గురికాకుండా సమాచారం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన ఘటనా స్థలికి చేరుకొని మంటలను ఆర్పడం జరుగుతుందని వారు వివరిస్తున్నారు. కమలాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్, అడ్డరోడ్డు ప్రాంతాల్లో నిర్వహించిన విన్యాసాలు ప్రజలను ఆలోచింపచేశాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జి అధికారి జనార్ధన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ టులో ఇంటర్ సెకండియర్ బైపీసీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు చెరుకూరు శ్రీనివాస్ అభినందిస్తూ బహుమతులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ విజయానికి ప్రధాన కారణం విద్యార్థులు క్రమంగా పాఠశాలకు హాజరవుడం, సకాలంలో ప్రభుత్వము కూడా ఉచిత టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, అందించడము, మధ్యాహ్న భోజనం కూడా అందించడం, ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా స్లిప్ టెస్ట్‌లు నిర్వహించి పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులను చేశారని వారు తెలిపారు. అలాగే సెకండియర్ సిఇసి గ్రూపులో ఏంజెల్ ప్రణీత రాణి 625 మార్కులు సాధించి స్కూలు టాపర్‌గా నిలిచారని తెలిపారు. మొదటి సంవత్సరంలో బైపిసి లో 25మంది పరీక్షలు రాయగా 16మంది విద్యార్థులు పాసై 64శాతం సాధించగా, రెండో సంవత్సరంలో కూడా 25మంది పరీక్షలు రాయగా 16మంది పాసై 64 శాతం సాధించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆవుల వెంకట్, రమేష్, సురేష్, కృష్ణవేణి, రాధాచ, పద్మావతి, రెడ్డిసాయి తదితరులు పాల్గొన్నారు.

కందుల శివానందరెడ్డి చిరస్మరనీయుడు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: జీవ రాసులలో మానవ జన్మ చాలా గొప్పదని అటువంటి జీవితంలో శివా నంద రెడ్డి చేసిన సేవలు మరువలేనివని అందుకే ఆయన చిరస్మరనీయుడని పీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లిలోని కందుల ఓబుళరెడ్డి చారిటీస్ ఐటిఐలో కందుల శివానందరెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు శివానందరెడ్డి చిత్ర పటానికి అహుతులు సిబ్బంది విద్యార్థులు పుష్పాంజలితో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ శివానందరెడ్డి వ్యక్తిత్వం చాలా గొప్పదని మితభాషి అని నిగర్వి అని కొనియాడారు. ఏ పార్టీలో వున్న ఉన్నత స్థానంలో వున్నారని అజాత శత్రువు అని పేర్కొన్నారు. విద్యా వ్యాపార పారిశ్రామిక రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానం అని చెప్పారు. పుట్టిన ప్రతి వ్యక్తి గిట్టక మానదని అయితే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు నిలుపుకోవాలని అందుకే శివానందరెడ్డి చిరస్మరనీయుడని తులసిరెడ్డి పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ప్రసాదరావు మాట్లాడుతూ అరుదైన వ్యక్తిత్వం గల నాయకుడు అని అటువంటి సంస్థలో వున్నందుకు గర్వపడుతున్నా మని అన్నారు. కళాశాలల యాజమాన్యంలలో శివానందరెడ్డి ప్రత్యేక స్థానం అని కొనియాడారు. ఇంకాటి. వెలమ వారి పల్లి మాజీ సర్పంచ్ రహీం అమర్ నాథ్. ప్రభాకరనాయుడు. విజయభాస్కర్. చంద్రశేఖర్ ఉత్తమరెడ్డి. వెంకటరెడ్డి. మార్కయ్య. ఆది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రాజీవ్ కాలనీలో గల వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మసీదులలో బాల్యవివాహాలను అరికట్టండి

తహసిల్దార్ ను కోరిన ప్రభుత్వ ఖాజీ కె.ఎస్.నవాజుద్దీన్

విశాలాంధ్ర - పీలేరు : పీలేరు మండల పరిధిలోని మసీదులలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టాలని పీలేరు తహసిల్దారు భీమేశ్వరరావును ప్రభుత్వ మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి ఖాజీ గా విధులు నిర్వహిస్తున్న కె.ఎస్. నవాజుద్దీన్ కోరారు. ఈ సందర్భంగా తాహసిల్దారుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో పీలేరు మండలం లోని మసీదులలో నిర్వాహకులు వివాహాలు చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని అన్నారు. సక్రమమైన ధ్రువపత్రాలు లేకుండా వధూవరులకు వివాహాలు జరపడం వారి భవిష్యత్తుకు అంత మంచిది కాదు అని అన్నారు. గుట్టు చప్పుడు కాకుండా అలా వివాహాలు జరిపించడంవలన వధూవరుల జీవితాలతో చెలగాట మాడుతూ వారి కుటుంబాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. నిర్ణీత రుసుము కన్నా ఎక్కువగా ఇష్టారాజ్యంగా వధూవరుల నుండి వసూలు చేసుకుని సొంత రసీదు పుస్తకాలతో విచ్చలవిడిగా వివాహాలు జరిపించడం పై ఆవేదన చెందారు. బాల్యవివాహాలను అరికట్టాల్సిన ఐసిడిఎస్ శాఖ వారు కూడా మసీదుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై తగిన ఆదేశాలను తమ సిబ్బంది ద్వారా మసీదు నిర్వాహకులకు తెలియజేస్తామని తహసిల్దారు సానుకూలంగా స్పందించారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ కె ఎస్ నవాజుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులతో మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి నియమించబడిన ఖాజీ ల ద్వారా ముస్లింలు అధికారికంగా వివాహాలు జరిపించుకోవ చ్చునని అన్నారు. ముస్లిం కుటుంబాల వారు వివాహాలు జరిపించుకోవడానికి తమను సంప్రదించాలని కోరారు. ఎవరైనా మసీదులలో ధర్మకర్తగా ఉండి వివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

అభాగ్యులకు అండ ముక్కా ఫౌండేషన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని అభాగ్యులకు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అండగా నిలిచింది. కోడూరు మండలంలోని రాఘవరాజుపురం గ్రామ నివాసి మహమ్మద్ (4) సంవత్సరాలు వయసు ఉన్న చిన్నారి బ్రెయిన్ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి భాదితునికి అందరి సమక్షంలో ముక్కా ఫౌండేషన్ సంస్థ ద్వారా లక్ష రూపాయలు చెక్కును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సభ్యులను జీవితంలో మరిచిపోలేమని ముస్లింలు అందరూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం :మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేల్ మండలంలోని ఎం రాచపల్లి గ్రామానికి చెందిన చిన్నారులు గత శనివారం 12వ తేదీన ఆడుకుంటూ దురదృష్టవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందిన ముగ్గురు పిల్లల కుటుంబాలకు మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప, అనంతపురం, కర్నూలు రీజియన్ బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ అడ్వయిజరీ కమిటి సభ్యులు దాడిశెట్టి సిద్దూ రాయల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కనకరాజు, సోషల్ మీడియా కన్వీనర్ కోటిరెడ్డి, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

ధ్వజావరోహణంతో ముగిసిన శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు

ఒంటిమిట్ట : తొమ్మిది రోజుల పాటు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడ పటాన్ని అవతనం చేశారు. బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకునే వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారని ఐతిహ్యం. విషమృత్యు నాశనం, రాజ్యపదవులవంటి సకల శ్రేయస్సులు పొందుతారని విశ్వాసం. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

కాంపిటీటివ్ సబ్జెక్టుని ప్రాక్టీస్ ద్వారా ఉద్యోగాలు

విశాలాంధ్ర- పీలేరు : క్రమశిక్షణమంచి నడవడిక, మంచి అలవాట్లు, మెరుగైన విద్యఫలితాలు, ఉద్యోగ కల్పనలకు మారు పేరు సిఎస్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి సాధ్యమని ప్రీమియర్ అకాడమీ గుంటూరు శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. పీలేరు పట్టణంలో సిఎస్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వారు 22వ వార్షికోత్సవ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రీమియర్ అకాడమీ గుంటూరు వారు శ్రీ సుబ్రహ్మణ్యం కాంపిటీటివ్ ట్రైనర్ హాజరయ్యారు గత నాలుగు నెలలుగా సిఎస్ఆర్ కాలేజీలో కాంపిటీటివ్ స్కిల్స్ ట్రైన్ చేశారు ఈ సందర్భంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు వారు మాట్లాడుతూ నేర్చుకున్నటువంటి కాంపిటీటివ్ సబ్జెక్టుని ప్రాక్టీస్ చేస్తూ ఉండడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎప్పటికప్పుడు సన్నద్ధంగా ఉంటారని తెలిపారు మరొక ముఖ్యఅతిథి మోహన్ నాయుడు బిర్లా సాఫ్ట్ కంపెనీ బెంగళూరు నుండి షాప్ లో టీం లీడర్ గా వర్క్ చేస్తున్నటువంటి సాఫ్ట్వేర్ ట్రైనర్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ఇండస్ట్రీలో మంచి జీతంతో ఉద్యోగం పొందాలంటే నైపుణ్యంతో కూడినటువంటి ప్రస్తుత షాప్ కోర్స్ని అందుపుచ్చుకుని సర్టిఫికెట్ పూర్తి చేయగలిగితే మంచి కంపెనీలలో అవకాశాలు దొరుకుతాయి అని తెలిపారు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి లావణ్య మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం యొక్క అకాడమిక్ రిపోర్ట్ ని ప్రజెంట్ చేశారు అలాగే ఈ సంవత్సరం స్వయం ద్వారా పేరుపొందినటువంటి ఐఐటి ఐఐఎం దిగ్గజ విద్యాసంస్థల ద్వారా సర్టిఫికెట్లు పొందాలని తెలిపారు అలాగే ఈ విద్యా సంవత్సరంలో ఫైనలియర్ విద్యార్థులకు టెక్ మహేంద్ర కంపెనీ నంది ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఎంప్లాయిబులిటీ స్కిల్స్ ఒక వారం వర్క్ షాప్ సంబంధించి సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. అలాగే కళాశాల కరస్పాండెంట్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం ప్రస్తుత ఉద్యోగాల అవసరాలకు తగ్గట్టు వారి స్కిల్లని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ వెళ్తూ వచ్చినటువంటి అవకాశాల్ని వినియోగించుకొని మంచి సంస్థలలో ఉద్యోగాలు పొందాలని కోరారు. తర్వాత విద్యార్థులకు వివిధ పోటీలలో బహుమతి ప్రధానం అందజేయడం జరిగినది ముఖ్యంగా కల్చరల్ ఆక్టివిటీస్ లో విద్యార్థులు పాల్గొని ఆనందాన్ని పంచుకొన్నారు.. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్ బోధేశ రాధాకృష్ణ నరసింహులు అజిత కరుణ షబనం కిరణ్ అశోక్ జనార్ధన్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు

అంజాద్ బాషను సన్మానించిన ప్రవాసాంధ్రులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరి కమిటీ సభ్యులుగా నియమితులైన మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి.అంజాద్ భాష ని సన్మానించిన కువైట్, సౌదీ అరేబియా యన్ఆర్ఐ (ప్రవాసాంధ్రులు,) ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పార్టీ ఆదేశాలను సుచితప్పకుండా పాటిస్తూ అధికార పార్టీ చేస్తున్న ఆగడాలను ప్రజల్లోకి తీసుకెళ్ళలనీ కోరారు. ఈ సందర్భంగా ఇలియాస్, అన్సర్ మాట్లాడుతూ ప్రముఖ సామాజిక వేత్త సామాన్య కార్యకర్తను కూడా నవ్వుతూ పలకరించి గౌరవించే మహోన్నత నాయకులు అంజాద్ బాషా గారు మరెన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని మనసారా దేవుని ప్రార్థిస్తూ గల్ఫ్ ప్రవాసాంధ్రులందరి తరపున వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్ బి.హెచ్ , అప్సర్ అలీ, అబీరార్, షేక్ అన్సర్, షేక్ గయాజ్, బాబు భై , అబ్దుల్ సత్తార్, షౌకత్, అబ్దుల్ రౌఫ్ , అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్పిఎస్ నూతన కమిటీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని ఎంఆర్పిఎస్ నూతన కమిటీగా అన్ని మండల కమిటీలు గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని మండల కమిటీలను నూతనంగా ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులకు ఆదేశించారు. ఈ పిలుపులో భాగంగా గతంలోనే ప్రకటించిన విధంగా బ్రహ్మంగారిమఠం మండల కమిటీ ఆది జాంబవా అరుంధతి అన్నదాన సత్రం కక్కయ్య మఠం వద్ద సమావేశం నిర్వహించి ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా ఎర్రంపల్లి జ్ఞానేశ్వర్ రావు, ఉపాధ్యక్షులుగా సగిలి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా హరి, మండల ప్రధాన కార్యదర్శిగా, అంటోని సహాయ కార్యదర్శి కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఈ కార్యక్రమానికి జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు, రాజు మాదిగ, మరో కొంతమంది సీనియర్ నాయకులు బ్రహ్మంగారిమఠం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.